<u>పత్రికా ప్రకటన</u>

తేది.17-05-2018.

# దొంగతనం కేసులలో తీసుకుంటున్న చర్యలు

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

1) విజయవాడ నగరంలో ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రిపోర్టు అయిన ప్రతి ప్రోపర్టీ కేసులను వదలకుండా, తక్కువ ప్రోపర్టీ అయినప్పటికీ రిపోర్టు అయిన ప్రతి కేసును నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

2) పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ప్రతి ప్రోపర్టీ కేసులో సిసిఎస్ సిబ్బంది నిందితులు పట్టుకుని, వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం మరియు ప్రోపర్టీని రికవరీ చేసి బాధితులకు సరైన న్యాయం చేయడం జరుగుతుంది.

3) సాధ్యమైనంత వరకు నేరాలను నియంత్రించుటకు విజయవాడ పోలీసులు కృషిచేస్తున్నారు. నేరస్థుల కదలికలపై పటష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

4) కొన్ని దిన పత్రికలలో విజయవాడ నగరంలో కేసులు అధికంగా నమోదు చేస్తున్నట్లు కాని రికవరీ లేదని ప్రచురించడం జరిగింది. కాని వాస్తవానికి విజయవాడ నగరంలో ప్రతి నిత్యం వి.ఐ.పి మరియు వి.వి.ఐ.పిల బందోబస్తు ఉండుట వలన మరియు సిసిఎస్‌లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నప్పటికి సాధ్యమైనంతవరకు, సిసిఎస్ పోలీసులు ప్రోపర్టీ కేసులలో నిందితులను పట్టుకుని ప్రోపర్టీని రికవరీ చేయడం జరుగుతుంది.

5) ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి ఎక్కువ మంది తలుపులు తెరచి నిద్రపోవడం, ఆరుబైట నిద్రపోవడం మరియు డాబాల పైన పడుకోవడం జరుగుంది. ఈ క్రమంలో నిందితులు ఓపెన్ డోర్ నేరాలకు పాల్పడుతూ సెల్‌ఫోన్‌లను, హ్యాంగర్‌కు తగలించిన షర్టు జేబులోని చిన్న పాటి నగదు దొంగలించబడిన నేరాలను కూడా రిజిస్టర్ చేయడం జరుగుతుంది.

6) దోపిడీ నేరాలలో నిందితులు సెల్‌ఫోన్‌లు మరియు తక్కువ సొమ్ము దోపిడీకి గురైనా, దోపిడీ నేరంగా పరిగణించి కేసు నమోదు చేయబడుతుంది. అనగా పోలీస్ కమీషనర్ గారు చిన్న నేరాన్ని కూడా సీరియస్‌గా పరిగణించడం వలన నేరాలను నియంత్రించడం జరుగుతుంది.

7) అయినప్పటికీ ప్రజలు తగు ముందస్తు భద్రతా చర్యలు అనగా లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టంను, సీసీ కెమేరాలను వినియోగించుకుంటూ అత్యవసర సమయంలో డయల్-100 సేవలను వినియోగించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా తెలియజేయడమైనది.

--xx--